

కుటుంబసభ్యులతో కలిసి శ్రీవారిని దర్శించుకున్న మంత్రి రాంప్రసాద్‌రెడ్డి


# వైఎస్ఆర్-అన్నమయ్య

తెలుగు జాతీయ దినపత్రిక

వార్త

బుధవారం 07 ఆగష్టు 2024


## నాటు తుపాకీతో కాల్చుకొని వ్యక్తి మృతి

- ఆర్థిక ఇబ్బందులు, అనారోగ్య కారణమే అన్న కుటుంబ సభ్యులు

- సంఘటనా స్థలాన్ని పరిశీలించిన సీఐ, ఎస్సై





**రాయచోటి, ఆగస్టు 6, ప్రభాతవార్త:**

మండల పరిధిలోని నారాయణరెడ్డిపల్లి గ్రామం తిరుమల రాయగుట్ట జగనన్న కాలనీ వద్ద మంగళవారం ఉదయం 7 గంటల సమయంలో నాటు తుపాకీతో కాల్చుకొని రాజగోపాల్(47) మృతి చెందాడు. పోలీసుల వివరాల మేరకు చిన్నమండెం మండలం బోనుమల గ్రామం కనకంటివారిపల్లికి చెందిన రాజగోపాల్ తన కుటుంబంతో కలిసి 2 సంవత్సరాల క్రితం జగనన్న కాలనీ వద్ద ఇటుకలు వేసుకుంటూ జీవనం సాగిస్తున్నాడు. ఆర్థిక ఇబ్బందులు, అప్పుల బాధలు ఉన్నట్లు తెలిపారు. ఆరోగ్యం బాగాలేక ఇటీవల ఆసుపత్రికి వెళ్లి చికిత్స చేయించుకొని వచ్చినట్లు తెలిపారు. ఆర్థిక, ఆరోగ్య బాధలు తాళలేక తాగుడుకు బానిసైన రాజగపాల్ మంగళవారం నాటు తుపాకీ తెచ్చుకొని కుటుంబ సభ్యుల ముందే గడ్డం కింద పెట్టుకొని కాల్చుకున్నట్లు తెలిపారు. మెదడు చెల్లాచెదురై కనుగుడ్లు పది మీటర్ల దూరంలో పడ్డాయి. విషయం తెలుసుకున్న సీఐ తులసీరాం ఎస్సై రామకృష్ణ సంఘటనా స్థలానికి వెళ్లి పరిశీలించారు. ఆత్మహత్యకు గల కారణాలను కుటుంబ సభ్యులను అడిగి తెలుసుకున్నారు. మృతుడికి భార్య, ఇద్దరు కుమారులు ఉన్నట్లు తెలిపారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

# జాతీయ చేనేత దినోత్సవం సందర్భంగా ప్రత్యేక కధనం

### 85ఏళ్ల క్రితమే తమిళనాడు మంత్రి వివి గిరి ప్రశంసలు అందుకున్న ప్రొద్దుటూరు నేతన్న ప్రతిభ

### తరాలు మారినా ఛిద్రంగానే నేతన్న బ్రతుకులు.. ఈ ప్రభుత్వం అయినా నేతన్న మార్చేనా?

### ఆగస్టు 7 చేనేత దినోత్సవం సంధర్భంగా కొత్త ప్రభుత్వం నేతన్నలకు అండగా నిలిచేనా?





**ప్రొద్దుటూరు, ఆగస్టు 06, ప్రభాతవార్త:**

ప్రొద్దుటూరుకు పట్టణానికి చెందిన ఆడిటర్ పోలంకి వరదరాజులు కుటుంబం పూర్వం చేనేత వృత్తిపై ఆధారపడి జీవనం కొనసాగించేంది. వరదరాజులు తండ్రి పోలంకి పెద్దరామయ్య కుట్లు లేకుండా పూర్తిగా మగ్గంపైనే ప్యాంటు, జాతీయ జెండాను తయారు చేసి తన ప్రతిభను చాటుకున్నారు. 1940 మార్చి 25న కడపలో ఏర్పాటుచేసిన జిల్లా ఇండస్ట్రియల్, కమర్షియల్ మ్యూజియంలో దీనిని ప్రదర్శించారు. ఈయనకు ప్రతిభను మెచ్చుకున్న అప్పటి తమిళనాడు మంత్రి వీవి గిరి పోలంకి రామయ్యకు అభినందించి ప్రశంసాపత్రాన్ని అందజేశారు. తన తండ్రి ప్రతిభను గుర్తించిన అప్పటి మున్సిపల్ శాఖాదికారి ఆయనకు చేనేత ఉపాధ్యాయుడిగా ఉద్యోగం ఇచ్చారు. కానీ అప్పటి పరిస్థితుల దృష్ట్యా ఆయన ఉద్యోగాన్ని తిరస్కరించారు. తన తండ్రి పోలంకి పెద్ద రామయ్య కుట్టులుని ప్యాంట్ మరియు జాతీయ జుండానే తయారుచేసి బ్రిటిష్ ప్రభుత్వంలోనే ప్రశంసలు పొందడం గర్వంగా ఉందని పోలంకి వరదరాజులు మరియు ఆయన కుటుంబ సభ్యులు అంటున్నారు. తన తండ్రిని గుర్తించుకునేందుకు వరదరాజులు కుటుంబసభ్యులు నేటికి ఆ ప్యాంటును, ప్రశంసాపత్రాన్ని భద్రపరుచుకున్నారు. ప్రస్తుత సమాజంలో నేతన్న కుటుంబాన్ని గుర్తించేవారు లేరని, వారికి ప్రభుత్వం నుండి ఎటువంటి సాయం అందడం లేదని దేశానికి రైతు ఎంత ముఖ్యమో నేతన్న కూడ అంతే ముఖ్యం నేతన్నలకు సబ్సిడీపై మగ్గానికి సంబంధించి పరికరాలు ప్రభుత్వం అందించాలని ఆయన కోరుతున్నారు. కడప జిల్లాలోని జమ్మలమడుగు, వేపరాల, మైలవరం, దొమ్మరనంద్యాల, మొరగుడి, ప్రొద్దుటూరు, ఖాజీపేట, మాధవరం, పుల్లంపేట ప్రాంతాల్లో అత్యధికంగా ప్రజలు చేనేత వృత్తిపై ఆధారపడి జీవనం సాగిస్తున్న విశయాన్ని ప్రభుత్వం గుర్తించాలని ఆయన కోరారు. ఆగస్టు 7వ తేదిన చేనేత దినోత్సవం సంధర్భంగా ఇకనైనా చేనేతల బ్రతుకుల్లో మంచిరోజులు రావాలని, ప్రధాన మంత్రి నరేంద్ర మోడి ఈ మధ్య నిర్వహించిన మాన్‌కీబాత్ కార్యక్రమంలో స్వాతంత్ర్య దినోత్సవానికి ప్రజలు అందరూ ఖాది, ఆప్కో వస్త్రాలను ధరించాలని పిలుపునియ్యడం సంతోషమని, చేనేతలకు ప్రభుత్వం ఆపన్న హస్తం అందించి కార్పొరేషన్ల ద్వారా వారికి సబ్సిడి రుణాలు అందించి, వారికి అపెరల్ పార్క్ ఏర్పాటుచేయాలని చేనేతలు కోరుకుంటున్నారు. నేతన్న వృత్తిని కనుమరుగు కాకుండా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చేయూతను అందించి వారి ఆర్థిక అభివృద్ధికి తోడ్పడాలని చేనేతలు ఆశిస్తున్నారు. చేనేత కులానికి చెందిన ఉపాధ్యాయుడు వద్దీ మాధవ చేనేతల వృత్తిని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వాలదేనని అన్నారు.

## ప్రాథమిక ఆరోగ్యకేంద్రాల ఆకస్మిక తనిఖీ



**పోరుమామిళ్ల రూరల్, ఆగస్టు 6 (ప్రభాతవార్త):**

మండంలోని టేకూరుపేట, నరసాపురం, కలసపాడు మండలాలలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను జిల్లా వైద్య ఆరోగ్యశాఖాదికారి డాక్టర్ నాగరాజు మంగళవారం ఆకస్మిక తనిఖీ చేశారు. అలాగేట ఏకూరుపేట ఆశ, ఏఎన్ఎంలకు విధి నిర్వామణ మీద నిర్దేశం చేయడం జరిగింది. అలాగే అన్ని ఆరోగ్యకేంద్రాలలోని రికార్డులను పరిశీలించారు. అలాగే ల్యాబ్, ఫార్మసీ, కాన్పుల గదిని పరిశీలించి తగు సూచనలు ఇచ్చారు. అంతేగాక తల్లిపాల వారోత్సవాలలో బాగంగా మాట్లాడుతూ బిడ్డకు జన్మనిచ్చిన తల్లి గంటలోపే బిడ్డకు పాలు ఇవ్వాలని, ముర్రుపాలు బిడ్లకు అమృతం లాంటివని, సంజీవనితో సమానమని, ప్రతి తల్లి కనీసం ఆరు నెలల వరకు బిడ్డకు పాలు ఇవ్వవలెనని తెలిపారు. అలాగే ఆసుపత్రి సిబ్బంది అందరూ సమయపాలన పాటించాలన్నారు. మీకు ఇచ్చిన టార్గెట్లను పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గణాంకాధికారి రమేష్‌రెడ్డి, అసిస్టెంట్ మలేరియా అధికారి వెంకటరెడ్డి, డాక్టర్ కరిష్మా, హెల్త్ ఎడ్యుకేటర్ సాదు వెంకటేశ్వర్లు, పీహెచ్‌సీ సూపర్‌వైజర్లు, ఏఎన్ఎంలు, ఆశ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## నేటి నుంచి హర్ ఘర్ తిరంగా

## పెద్దరంగాపురంలో అంకాలమ్మ ఆలయ ప్రతిష్ఠ మహోత్సవం

4లో

## కోట్లు విలువ చేసే భూమిని కబ్జా

- కె.వెలమవారిపల్లె వద్ద కనుమరుగవుతున్న గుట్టలు
- గతంలో ఫిర్యాదు చేసినా పట్టించుకోని అధికారులు
- ఆక్రమణదారులకు అండగా రెవెన్యూ, విద్యుత్ అధికారులు
- భూ ఆక్రమణపై సమగ్ర విచారణ జరిపిస్తాం
- పట్టభద్రుల ఎమ్మెల్సీ భూమిరెడ్డి రామగోపాల్‌రెడ్డి



**పులివెందుల, ఆగస్టు 6, ప్రభాతవార్త ః**

పులివెందుల మున్సిపాలిటీ పరిధిలోని కె.వెలమవారిపల్లె వద్ద జాతీయ రహదారులకు మధ్యలో ఉన్న వేల కోట్ల విలువ చేసే ప్రభుత్వ భూములను అన్యాక్రాంతం చేస్తూ విచ్చలవిడిగా భూ బకాసురులు ఆక్రమించి తమ పరం చేసుకోవడం జరిగిందని పట్టభద్రుల ఎమ్మెల్సీ భూమిరెడ్డి రామగోపాల్‌రెడ్డి అన ఆనరు. మంగళవారం ఆయన వెలమవారిపల్లె గ్రామ సమీపంలోని కబ్జాకు గురైన భూములను సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతిపక్షంలో ఉన్నప్పుడు కూడా ఈ ఆక్రమణల విషయమై రెవెన్యూ అధికారులకు ఫిర్యాదు చేశామన్నారు. వీఆర్వో, ఆర్ఐలు కూడా పై అధికారులకు విషయం తెలిపామని చెప్పారని, కానీ ఏ రోజూ కూడా అధికార యంత్రాంగం ఈ కొండలవైపు కానీ, ఈ భూములవైపు కానీ కన్నెత్తి చూడకుండా కబ్జాదారులకు అండగా ఉన్నారన్నారు. గత ప్రభుత్వంలో ఏ విధంగా భూములను కబ్జా చేసి ఆక్రమించుకున్నామో ఇప్పుడు కూడా అదే విధమైన పంథాను కొనసాగించాలని ఆలోచనతో కొంతమంది కబ్జాదారులు ఉన్నారని, ఈ ప్రాంతంలో ఉన్న కొండలు, గుట్టలన్నీ మటుమాయమయ్యాయన్నారు. ఇక్కడ ఉన్న మిషన్లు, టిప్పర్లు పోలవరంలో కూడా పనిచేయదన్నారు. పులివెందుల ప్రాంతంలో అసైన్డ్ భూములు పంపిణీనే జరగలేదని, పులివెందుల మున్సిపాలిటీ చుట్టూ ఐదు కిలోమీటర్ల వరకు ప్రభుత్వ భూములను ఇవ్వకూడదన్న ప్రభుత్వ నిబంధన ఉందని, కానీ అధికారుల నిర్లక్ష్యంతో కోట్లు విలువ చేసే భూములు కబ్జాకు గురవుతున్నాయన్నారు. ప్రభుత్వ రికార్డులలో ఆక్రమణకు గురైన భూమికి ఎవరు కూడా కేటాయించినట్లు లేదని, ప్రభుత్వ భూమిగానే రికార్డుల్లో నమోదైందన్నారు. పులివెందుల రెవెన్యూ అధికారులకు అంతా తెలిసినా కూడా వీఆర్వో కానీ, ఇతర అధికారులు కానీ మేము ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేశామని అంటున్నారు తప్ప ఆక్రమణలను అడ్డుకోలేదన్నారు. పులివెందుల రెవెన్యూ అధికారులు ఏ పై అధికారికి ఫిర్యాదు చేశారో, ఏ అధికారి నిర్లక్ష్యంగా వ్యవహరించారో జిల్లా కలెక్టరు దృష్టికి రెండు రోజుల్లోగా తీసుకువెళ్లి ఈ అక్రమాలపై సమగ్ర విచారణ జరిపి నిజానిజాలను నిగ్గు తేలుస్తామని అన ఆనరు. 2000 సంవత్సరం నుండి పులివెందులని యోజకవర్గం వెలమవారిపల్లె, వెంకటాపురం గ్రామ పొలంలో కానీ భూమిలేని నిరుపేద రైతులకు భూమిని పంపిణీ చేసిన దాఖలాలు లేవని ఆయన నఅ ఆనరు. పట్టణానికి కూతవేటు దూరంలోనే అధికారులంతా ఇదే దారిలో తిరుగుతూ ఉన్నా కూడా ఆక్రమణదారులపై ఎలాంటి చర్యలు తీసుకో కపోవడం చూస్తోంటే అరికట్టాల్సిన అధికారులే అండగా ఉంటున్నారన్నారు. ఒకవైపు మెడికల్ కళాశాల, మరోవైపు బెంగళూరు-అమరావతి ప్రధాన రహదారుల మధ్యలో ఉన్న వందల కోట్ల రూపాయలు విలువచేసే వందల ఎకరాల భూములను కబ్జా చేశారని అన్నారు. జిల్లా కలెక్టరును కలిసి దీనిపై సమగ్ర విచారణ జరిపించేలా చేస్తామన్నారు. ఎవరైతే భూ ఆక్రమణదారులు ఉన్నారో వారిపై చర్యలు తీసుకుని ఆక్రమిత భూములను మళ్లీ ప్రభుత్వ ఆధీనంలోకి వచ్చేలా చేస్తామన్నారు. పట్టణానికి ఇంత దూరం వరకు ఎటువంటి పట్టాదారు పాసుపుస్తకాలు లేకపోయినా విద్యుత్ శాఖ అధికారులు ఏ విధంగా వారికి ట్రాన్స్‌ఫార్మర్లు బిగించి మీటర్లకు అనుమతులు ఇస్తున్నారో అర్థం కావడం లేదన్నారు. ఈ విషయంపైన కూడా సమగ్ర విచారణ జరిపిస్తామన్నారు. అవసరమైతే ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు వద్దకు ఈ విషయాన్ని తీసుకువెళ్లి ఎవరైతే భూ కబ్జాదా రులపైన నిర్లక్ష్యం వహించిన అదికారులపై కఠిన చర్యలు తీసుకునేలా చేస్తామన్నారు. ఈ కార్యక్ర మంలో కడప జిల్లా పార్లమెంట్ కార్యదర్శి బొజ్జా మైసూరారెడ్డి, తాళ్లపల్లె వెంకటేశ్వర్‌రెడ్డి, మహే ష్‌రెడ్డి, శివారెడ్డి, టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## కానరాని తల్లిపాల వారోత్సవాలు

**రాయచోటి, ఆగస్టు 6, ప్రభాతవార్త:**





రాయచోటి డివిజన్ పరిధిలోని పలు మండలాల్లో పలుచోట్ల తల్లిపాల వారోత్సవాలు నత్త నడకన సాగుతున్నాయనే ఆరోపణలు వస్తున్నాయి. అంతేకాకుండా కొన్ని మండలాల్లోని మారు మూల గ్రామాల్లో సైతం ఈ వారోత్సవాలు జరిగిన సందర్భాలు లేవని కొందరు ఆరోపి స్తున్నారు. కొన్ని సెంట్రల్‌లో కొందరు గ్రామీణ ప్రాంతాల్లో ఉండకుండా పట్టణ ప్రాంతాల నుంచి గ్రామీణ ప్రాంతానికి వెళ్లడంతో తూతూ మంత్రంగా నిర్వహించడమే కాకుండా చాలా చోట్ల ఇవాళ చివరన నిర్వహించనున్నట్లు ఆరోపణలు వస్తున్నాయి. అలాగే అంగన్‌వాడీ సెంటర్‌లో జిల్లా అధికారుల పర్యవేక్షణ లోపం వల్ల నిర్లక్ష్యంగా సెంటర్లలో అంగన్‌వాడీ కార్యకర్తలు ఇలాంటి కార్యక్రమాలను నత్తనడకన సాగిస్తున్నట్లు పలు విమర్శలకు తావిస్తోంది. ఇప్పటికైనా జిల్లా అధికారులు పర్యవేక్షించి అంగన్‌వాడీ సెంటర్లలో ఎలాంటి పోషక కార్యక్రమాలు విజయవంతం గా సాగేలా తగు చర్యలు తీసుకోవాల్సిన బాధ్యత జిల్లా అధికారులపై ఎంతైనా ఉంది.

## వైభవంగా శ్రీ సత్యనారాయణ స్వామి విగ్రహ ప్రతిష్ఠ



**బద్వేలు అర్బన్, ఆగస్టు 6 ప్రభాతవార్త :**

బద్వేలు మున్సిపాలిటీ పరిధి నెల్లూరు రోడ్డు, గౌరిశంకర్‌నగర్‌లో ఇటీవల బ్రాహ్మణ సంఘం కమిటి సభ్యుల సహకారంతో నిర్మాణం చేపట్టిన శ్రీ రమాదేవి సహిత సత్యనారాయణ స్వామి, శ్రీ ఆదిశంకరాచార్య సహిత, శ్రీ గాయత్రిదేవి, శ్రీ ఆదిత్య అంబిక, విష్ణుగణనాథ సహిత ఉమామహేశ్వర స్వామి, శ్రీ ఆదిత్యాది నవగ్రహ, గరుత్మంత ధ్వజ మరియు ఉత్సవ మూర్తుల సంప్రోక్షణ చల ప్రతిష్ట, శిఖర కలశ ప్రతిష్ట మహాకుంభాబిషేక మహోత్సవాలు శ్రావణమాసం సోమవారం నుంచి ప్రారంభమైన విషయం తెలిసిందే. కాగా మంగళవారం నాటి విగ్రహ ప్రతిష్ట కార్యక్రమాలలో నవగ్రహారాధన, వాస్తు లింగతో భద్రసర్వతోభద్ర దేవతారాధన, జప, హోమ, అర్చన, అభిషేక పారయణములు, యదాశక్తి, దేవతాహోమములు, మంగళహారతి, తీర్థ ప్రసాద వినియోగం సాయంత్రం క్షీరాధివాసము, పంచగవ్యాదివాసము, చందనాది, భస్మాదివాసము, దీక్షాది వాసము, దీక్షాధి వాస హోమములు, మంగళహారతి, తదితర కార్యక్రమంలో కన్నుల పండువగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వార్త సర్క్యులేషన్ మేనేజర్ న్యూమర్స్ వెంకటేశ్వరరావు, ఉపాధ్యాయులు శేషఫణి, పబ్బతి, సత్యనారాయణతోపాటు పలువురు విశేష సంఖ్యలో భక్తులు తరలి వచ్చి తమ భక్తిని చాటుకున్నారు. అధ్యక్షులు చెప్పలి వెంకటేశ్వర్లు, బ్రాహ్మణ సంఘం కమిటి గౌరవాధ్యక్షులు ఎ.నాగరాజుశర్మ, హనుమంతరావు, రాజేశ్వరరావు, సీతారామశాస్త్రి, సత్యనారాయణ శర్మ, గౌరవసలహాదారులు రాయపెద్ది సుబ్బరామశర్మ, ప్రధాన కార్యదర్శి తంగి సత్యనారాయణశర్మ, కోశాధికారి బోయలకుంట్ల సుబ్బనరసయ్య, ఉపాధ్యక్షులు సింగనమల శివ ప్రసాదరావు, తీర్థాల నాగరాజశర్మ, హెచ్ఎల్. మదుసూధనరావు, ప్రభాకరశాస్త్రితో పాటు పలువురు కమిటి సభ్యుల ఆధ్వర్యంలో కార్యక్రమాలు నిర్వహించారు. నూతన ఆలయాన్ని దర్శించుకునేందుకు అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని స్వామివారికి కాయ కర్పూరం సమర్పించి తమ మొక్కులు తీర్చుకున్నారు.



## పేదలకు ఆపన్నహస్తం అన్నాక్యాంటిన్లు

- ప్రజా సమస్యల పరిష్కారం కోసం ఎంతవరకైనా పోరాడుతాం

- నియోజకవర్గ ఇన్‌ఛార్జి బీటెక్ రవి



**పులివెందుల, ఆగస్టు 6, ప్రభాతవార్త ః**

ప్రతి పేదవాడు పస్తులుండకుండా కడుపునిండా భోజనం అందించాలన్న ఉద్దేశంతో సీఎం ప్రవేశపెట్టిన మహోన్నత పథకం అన్నా క్యాంటిన్‌లు అని, ప్రజల సమస్యలు పరిష్కరించేందుకు ఎంతవరకైనా పోరాడుతామని పులివెందుల నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జి మారెడ్డి రవీంద్రనాథరెడ్డి(బీటెక్ రవి) అన్నారు. మంగళవారం పులివెందులలోని తెదేపా కార్యాలయంలో ప్రజాదర్బార్ ఏర్పాటు చేశారు. ప్రజలు తమ సమస్యలను చెప్పుకునేందుకు భారీగా తరలి వచ్చారు. బీటెక్ రవి ప్రజలతో మమేకమై తమ సమస్యలను సావధానంగా వింటూ సంబంధిత అధికారులతో చరవాణి ద్వారా మాట్లాడి సమస్యలను అక్కడికక్కడే పరిష్కరించారు. జరిలమైన సమస్యలను కూడా సావధానంగా వింటూ వాటిని పరిష్కరించేందుకు కృషిచేస్తానని హామీఇచ్చారు. ప్రతి ఒక్కరు కలిసేందుకు అవకాశం దొరకడంతో ప్రజలు ఆయనను కలిసి ఆనందంతో వెనుదిరిగారు. అనంతరం గాంధీసర్కిల్‌లోని అన్నాక్యాంటిన్ పనులను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల్లో ఘన విజయం సాధించిన కూటమి ప్రభుత్వం ఆధ్వర్యంలో ఇచ్చిన ఎన్నికల హామీల్లో భాగంగా సూపర్‌సిక్స్ పథకంలో ఒకటైన రూ.5కే భోజన పథకం అందించే అన్నా క్యాంటిన్లను ఘనంగా గౌరవ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ప్రారంభించి ఇచ్చిన మాట నిలబెట్టుకోవడం జరుగుతోందన్నారు. ఇందులో భాగంగా ఆగస్టు 15నుండి పులివెందులలో అన్నా క్యాంటిన్‌ను ప్రారంభించనున్నామని ఆయన అన్నారు. అన్నక్యాంటిన్ ప్రారంభించడం వల్ల చుట్టుపక్కల గ్రామాల నుండి పులివెందులకు వివిధ రకాలైన పనులపై వచ్చే ప్రజలకు, కార్మికులకు మేలు జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమీషనరు రమణారెడ్డి, తెదేపా రాష్ట్ర కార్యదర్శి, మార్కెట్ కమిటి మాజీ ఛైర్మన్ తూగుట్ల మధుసూధన్‌రెడ్డి, తెదేపా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## రీజనల్ డైరెక్టర్‌ను కలిసిన జిల్లా ఏపీఎన్జీవో నాయకులు



**కడప కార్పొరేషన్, ఆగస్టు 6, ప్రభాతవార్త:**
రీజనల్ డైరెక్టర్ డా.శ్రీనివాసులును మంగళవారం జిల్లా ఏపీఎన్జీవో నాయకులు కలిశారు. సిబ్బంది, అన్ని క్యాడర్ల వారిని సీనియారిటీ ప్రకారం ప్రమోషన్లు ఇవ్వాలని ఏపీఎన్జీవో జిల్లా అధ్యక్షులు బి.శ్రీనివాసులు, రీజనల్ డైరెక్టర్ డా.వై.శ్రీనివాసులును కోరారు. మంగళవారం కడప రీజనల్ డైరెక్టర్ ఆఫ్ హెల్త్ అధికారిగా నూతనంగా బాధ్యతలు చేపట్టిన డా.శ్రీనివాసులును ఏపీ ఎన్జీవో జిల్లా అధ్యక్షులు శ్రీనివాసులు, జిల్లా కార్యదర్శి రవికుమార్, జిల్లా నాయకులు శ్రీను, బాల పుల్లయ్య, సిటీ అధ్యక్షులు చిన్నయ్య, కార్యదర్శి సైలేశ్వర్‌రెడ్డి, సిటీ ఉపాధ్యక్షులు పద్మనాభం, రాష్ట్ర మహిళా ఉపాధ్యక్షులు జ్యోతి, ఉమెన్ వింగ్ నాయకులు గౌరీ, జ్యోతి, సుహాసిని, నిర్మలలు కలిసి శుభాకాంక్షలు తెలిపారు.

## రేషన్ షాపును ప్రారంభించిన ఎమ్మెల్యే



**కడప వైద్యవిభాగం, ఆగస్టు 6, ప్రభాతవార్త:**
కడప నగరం ఎన్జీవో కాలనీలోని 10వ డివిజన్‌లో మజీద్ వద్ద 88వ రేషన్ షాపును కడప ఎమ్మెల్యే రెడ్డప్పగారి మాధవిరెడ్డి ప్రారంభించారు. రేషన్ కార్డు కలిగిన వారికి సకాలంలో సరుకులు అందించాలని 88వ యాప్ డీలరు ముత్తుకూరు లక్ష్మీదేవికి ఎమ్మెల్యే సూచనలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పదో డివిజన్ టీడీపీ ఇన్‌ఛార్జి పట్నం వెంకటరమణ, స్థానికులు శ్రీరాములు, రాజోలి శివభరత్‌రెడ్డి, టీడీపీ నాయకులు కృష్ణారెడ్డి, రాజగోపాల్‌రెడ్డి, రెడ్డయ్య పాల్గొన్నారు.

## వక్ఫ్‌బోర్డు ఆస్తులను మెక్కేయడానికి కేంద్రం కుట్ర

**కడప వైద్యవిభాగం, ఆగస్టు 6, ప్రభాతవార్త:**



వక్ఫ్ బోర్డు ఆస్తులను మెక్కేయడానికి కేంద్ర ప్రభుత్వం ఎన్నో కుట్రలు చేస్తోందని సంఘ సేవకులు సయ్యద్ సలావుద్దీన్ ధ్వజమెత్తారు. సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఎన్డీఏ ప్రభుత్వం ఏర్పడి 55 రోజులు కాలేదు అప్పుడే బీజేపీ తన నిజరూపాన్ని బయట పెట్టింది. ముస్లింపై కక్ష సాధింపునకై నేరుగా వక్ఫ్ ఆస్తులనే దిగమింగాలని ఆలోచిస్తోందన్నారు. వక్ఫ్ ఆస్తులు భారత రాజ్యాంగం పియయత్ అప్లికేషన్ యాక్ట్ 1937 ద్వారా రక్షించబడుతున్నాయన్నారు. ఎన్డీఏ కూటమి లోని మిత్రపక్షాలు తమ స్వార్థపూరిత రాజకీయాలకు స్వస్తి పలికి కళ్లు తెరిచి బీజేపీకి బుద్ధి చెప్పాలంటే మద్దతును వవిరమించుకోవాలని పిలుపునిచ్చారు. బిబీజేపీ, ఆరెస్సెస్ వల్ల ప్రతి ఒక్కరికీ ప్రమాం ఉందని వక్ఫ్ చట్టాలు మార్చాలంటున్నారన్నారు. మను ధర్మం అంటూ అన్ని వర్గాలను బానిసలు చేస్తారన్నారు. వీరు మనిషి రూపంలో ఉన్న తోడేళ్లు. కావునా సోదరులారా బీజేపీ ప్రవేశపెట్టిన ప్రతి ప్రజావ్యతిరేక బిల్లులపై కలిసి కట్టుగా పోరాడుదామని పిలుపునిచ్చారు. ఈ విషయంపై కర్నూలులో రౌండ్ టేబుల్ సమావేశం త్వరలో ఏర్పాటు చేసి కార్యాచరణ రూపొందిస్తామన్నారు.

## మేడికుర్తిలో తల్లిపాల వారోత్సవాలు



**కలికిరి, ఆగస్టు 6, ప్రభాతవార్త:**
మండలంలోని మేడికుర్తి ప్రాథమికోన్నత ఉన్నత పాఠశాలలో మేడికుర్తి ఐసీడీఎస్ ప్రాజెక్టు ఆధ్వర్యంలో తల్లిపాల వారోత్సవ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా మేడికుర్తి వైద్యాధికారి డా.కావ్యగంధ హాజరయ్యారు. తల్లిపాల వారోత్సవాల కార్యక్రమంపై ఐసీడీఎస్ సూపర్‌వైజర్ సత్తాజ్ ఆధ్వర్యంలో విద్యార్థులతో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా మేడికుర్తి వవైద్యాధికారిని మాట్లాడుతూ బిడ్డ పుట్టిన గంట లోపే ముర్రుపాలు బిడ్డకు తాపించాలన్నారు. దాని వల్ల తల్లి కూడా ఎలాంటి అనారోగ్యానికి గురికాకుండా ఆరోగ్యంగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం సరిత, పాఠశాల ఉపాధ్యాయులు, ఆశా కార్యకర్తలు, అంగన్‌వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఇసుక దందాలకు పాల్పడితే ఉపేక్షించేదిలేదు

**మదనపల్లె, ఆగస్టు 6 ప్రభాతవార్త :**
నియోజకవర్గంలో ఇసుక దందాలకు పాల్పడితే ఎంతటి వారైనా ఉపేక్షించేది లేదంటూ ఎమ్మెల్యే షాజహాన్‌బాషా తెలిపారు. మంగళవారం ఆయన స్వగృహం వద్ద ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ పట్టణ పరిసర ప్రాంతాల్లో తనపేరు చెప్పి ఇసుకదందాలకు పాల్పడుతున్నట్లు తన దృష్టికి వచ్చిందన్నారు. ప్రభుత్వం పేదల కోసం ఉచిత ఇసుక సరఫరాచేస్తుంటే కొంతమంది నాయకులు తనపేరు చెప్పుకొంటూ దందాలకు పాల్పడుతున్నట్లు తెలియవచ్చిందన్నారు. ఇసుక దందాలకు పాల్పడితే చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ముఖ్యంగా నిమ్మనపల్లె, రూరల్ మండలంలోని చిప్పిలి కోల్డుస్టోరేజ్ ప్రాంతం, మదుసూదన్ థియేటర్ ప్రాంతాల్లో ఇసుక దందాలు చేస్తున్నట్లు ఫిర్యాదులు వచ్చాయన్నారు. ఇసుక రవాణాపై రెవెన్యూ, పోలీసుల ద్వారా చెకింగ్ చేయించడం జరుగుతుందన్నారు. ఇసుక దందాలకు పాల్పడేవారు ఇకనైనా మానుకోవాలన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు సూచనల ప్రకారం పేదకలు ఉచితంగా ఇసుక సరఫరా చేసేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. ఎమ్మెల్యే మంగళవారం పలు ప్రాంతాల్లో సుడిగాలి పర్యటన చేశారు. తొలుత వారపుసంతలో పర్యటించి సమస్యలను అడిగి తెలుసుకొన్నారు. అనంతరం జ్ఞానాంబిక డిగ్రీ, జూనియర్ కళాశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాల్గొని విద్యార్థులనుద్దేశించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఎస్.ఎ.మస్తాన్, ఆర్‌జె.వెంకటేష్, నాగూర్‌వల్లి, జేసిబి వేణు, రాధ, జేసిబి మధు తదితరులు పాల్గొన్నారు.



## ఓపెన్ స్కూల్ అడ్మిషన్ల ప్రక్రియను వేగవంతం చేయాలి



**రాయచోటి, ఆగస్టు 6, ప్రభాతవార్త:**
ఓపెన్ స్కూలు అడ్మిషన్ల ప్రక్రియను వేగవంతం చేయాలని అన్నమయ్య జిల్లా విద్యాశాఖాధికారి శివప్రకాష్‌రెడ్డి పిలుపునిచ్చారు. మంగళవారం రాయచోటి పట్టణంలోని డైట్ స్కూల్ హాల్లో అన్నమయ్య జిల్లా ఓపెన్ స్కూల్ ఏఐ కోఆర్డినేటర్ల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఓపెన్ స్కూలు పరీక్షల ద్వారా 14 సంవత్సరాల వారు చదవగలిగి, రాయగలిగి పదో తరగతి ఫెయిల్ అయినా చదువు మధ్యలో మానేసిన వారికి ఓపెన్ స్కూలు ద్వారా పదో తరగతి చదువుకునే అవకాశం ఉందన్నారు. అలాగే ఇంటర్‌కు 15 సంవత్సరాలు నిండి మధ్యలో మానేసిన వారు ఓపెన్ స్కూలు ద్వారా పూర్తిచేసే అవకాశం ఉందన్నారు. ఓపెన్ స్కూల్స్ రాష్ట్ర పరిశీలకులు అక్బర్ అలీ మాట్లాడుతూ ఓపెన్ స్కూలు చదివే వవారికి సెలవు దినాల్లో తరగతులు ఉంటాయని ప్రభుత్వమే సరళమైన భాషలో స్వీయ బోధన కోసం తయారు చేసిన పుస్తకాలు అందజేయడం జరుగుతుందన్నారు. అలాగే మహిళలు ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ, దివ్యాంగులతో పాటు మాజీ సైనిక ఉద్యోగులకు అడ్మిషన్ ఫీజులో రాయితీ ఉంటుందన్నారు. అన్నమయ్య జిల్లా ఓపెన్ స్కూలు కోఆర్డినేటర్ కొండూరు శ్రీనివాసరాజు మాట్లాడుతూ ఓపెన్ స్కూల్లో ప్రవేశం పొందాలనుకునే అభ్యర్థులకు రిజిస్ట్రేషన్ ఫీజు రూ.200లతో పాటు అడ్మిషన్ ఫీజు జనరల్ కేటగిరి అభ్యర్థులకు రూ.1400, మహిళలు ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ, దివ్యాంగులతో పాటు మాజీ సైనిక ఉద్యోగులకు రూ.900 ఉంటుందన్నారు. పరీక్షకు హాజరయ్యే వారికి సబ్జెక్టుకు రూ.వంద పరీక్ష ఫీజు ఉంటుందన్నారు. అనంతరం ఐఈడీ కోఆర్డినేటర్ జనార్ధన్‌రెడ్డి మాట్లాడుతూ ఓపెన్ స్కూలు పరీక్షలలో క్రికెడ్ ఆక్యుములేషన్ పరీక్ష విధానం ఉంటుందన్నారు. అభ్యాసకులు ఓపెన్ స్కూలు పరీక్షలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అనంతరం డైట్ ఇన్‌ఛార్జి ప్రిన్సిపల్ అజయ్‌కుమార్ మాట్లాడుతూ ఎంతో మంది చదువు మధ్యలో మానేసిన వారికి, పాఠశాలలకు వెళ్లి చదువుకునే అవకాశం లేని వారికి ఇతర వృత్తులలో ఉన్న వారికి వివిధ సంఘాలలో పని చేసే వారికి ఇంటి వద్ద నుంచి చదువుకునే వారికి సెలవుల్లో చదువుకునే వారికి ఈ ఓపెన్ స్కూలు పరీక్షల చాలా ఉపయోగపడతాయన్నారు.

## ఈ పంట నమోదుపై శిక్షణ

**మదనపల్లె, ఆగస్టు 6 ప్రభాతవార్త :**
ఈ పంట నమోదుపై రైతు సేవా కేంద్ర సిబ్బందికి వ్యవసాయ కార్యాలయం నందు శిక్షణ ఇస్తున్నట్లు ఏడి శివశంకర్ తెలిపారు. రైతులకు ఏ-పంట నమోదు, ఎంత ప్రాముఖ్యత, ఇన్‌పుట్‌సబ్సిడీ, ఉచిత పంటల భీమా విత్తనాలు కొనుగోలు, ధాన్యం కొనుగోలు వంటి వాటికి ఈ పంటనమోదులు తప్పనిసరి అన్నారు. ఈ పంట నమోదులో ప్రతి ఒక్క రైతును రిజిష్టర్ చేయించాలన్నారు. రైతు సేవా కేంద్రంలో సెప్టెంబర్ నెలాఖరులోగా ఈ పంట నమోదు కార్యక్రమాన్ని చేయించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏఓ జీఎన్.నాగప్రసాద్, ఉద్యానశాఖ అధికారి ఈశ్వర్‌ప్రసాద్, ఏఎస్ఓ సురేష్, రైతు కేంద్ర సిబ్బంది పాల్గొన్నారు.

## రైతాంగ సమస్యలపై జేసికి బిజెపి నాయకులు విన్నపం



**మదనపల్లె, ఆగస్టు 6 ప్రభాతవార్త:**
రాజంపేట పార్లమెంటరీ నియోజకవర్గంలోని రైతాంగ సమస్యలపై మంగళవారం భారతీయ జనతాపార్టీ కిసాన్‌మోర్చా రాయలసీమ జోన్ ఇన్‌చార్జ్ ఓసూరి కిరణ్‌కుమార్ ఆధ్వర్యంలో జాయింట్ కలెక్టర్‌కు విన్నవించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత వైసిపి ప్రభుత్వ హాయాంలో రైతులు తీవ్రంగా నష్టపోయారన్నారు. తెగిన అన్నమయ్యడ్యామ్‌ను వెంటనే నిర్మాణ పనులు చేపట్టాలన్నారు. హంద్రీనీవా కాలువ నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేసి పడమటి మండలాల రైతులకు న్యాయం చేయాలన్నారు. టమోటా గుజ్జుపరిశ్రమను ఏర్పాటు చేయాలన్నారు. బిందుసేద్యంపై పరికరాలను సబ్సిడీపై రైతులకు అందించాలన్నారు. నాణ్యమైన విత్తనాలను రైతుసేవా కేంద్రాల ద్వారా సబ్సిడీతో అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట బిజెపి నాయకులు పాల్గొన్నారు.

## భూములు రీవెరిఫికేషన్ చేయాలి : తహాశీల్దార్

**రామసముద్రం, ఆగస్టు 6 ప్రభాతవార్త :**



మండలంలోని తహాశీల్దార్ కార్యాలయంలో మంగళవారం సిబ్బందితో తహాశీల్దార్ నిర్మాలాదేవి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మండలంలో ఇప్పటి వరకు ఇచ్చిన భూములపై రీవెరిఫికేషన్‌ను చేయాలని సిబ్బందికి ఆదేశించారు. మండలంలో 946ఎకరాలు డికేటి భూములు సెటిల్‌మెంటు భూములుగా మార్చారన్నారు. వీటిని అన్నింటిని రీ వెరిఫికేషన్ చేసి లెక్కలు తేల్చాలన్నారు. విఆర్ఓలు, సిబ్బంది టీమ్‌లుగా ఏర్పడి భూముల రీవెరిపికేషన్‌లో పాల్గొని వేగవంతంగా పూర్తి చేయాలన్నారు. కార్యాలయానికి వచ్చిన ప్రతి అర్జీని ఎప్పటికప్పుడు బాధ్యతాయుతంగా సమస్యలు పరిష్కరించాలని తెలిపారు. ఈ సమావేశంలో డిటి శ్రీనివాసరావు, ఆర్ఐ నాగరాజు, సర్వేయర్ నాగరాజు, సీనియర్ అసిస్టెంట్ రెడ్డప్ప, రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఎలక్ట్రానిక్స్‌లో సాంకేతిక నైపుణ్యాలు పెంచుకోవాలి



**కురబలకోట, ఆగస్టు 6 ప్రభాతవార్త :**
ఎలక్ట్రానిక్స్ రంగంలో సాంకేతిక నైపుణ్యాలు పెంచుకుంటే ఉద్యోగ ఉపాధి అవకాశాలు మెండుగా లభిస్తాయని గెస్టు లెక్చరర్ సాయిచరణ్‌రెడ్డి అన్నారు. మంగళవారం మిట్స్ కళాశాలలో ఎలక్ట్రికల్, ఎలక్ట్రానిక్స్ ఇంజనీరింగ్ విభాగంలో ట్రిబుల్‌ఈ విద్యార్థులకు ముఖ్య అతిధి ఉపన్యాసాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోటీ ప్రపంచంలో ట్రిబుల్‌ఈ విద్యార్థులకు మంచి ఉద్యోగ అవకాశాలు ఉన్నాయని విద్యుత్ ఉత్పత్తి, పంపిణీ, ఎలక్ట్రానిక్స్, సెమీకండెక్టర్ పరిశ్రమ, ఆటోమిషన్, కంట్రోల్ సిస్టమ్స్, కమ్యూనికేషన్స్ రంగాలపై దృష్టి సారించాలని కోరారు. విద్యార్థులు ఎలక్ట్రికల్ సర్క్యూట్, పవర్‌సిస్టమ్స్ తదితర అంశాలపై సాంకేతిక నైపుణ్యం పెంపుందించుకోవాలన్నారు. జాతీయ స్థాయిలో నిర్వహించే గేట్ పరీక్షల్లో ఉత్తీర్ణత సాధిస్తే ప్రభుత్వ ఉద్యోగులు లభిస్తాయనా తెలిపారు. ఈకార్యక్రమంలో విభాగాదిపతి ఏవి.పవన్‌కుమార్, వెంకటేష్, ట్రిబుల్ ఈ విభాగం అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## అవగాహన కార్యక్రమాలు

**కురబలకోట, ఆగస్టు 6 ప్రభాతవార్త :**



విద్యార్థుల్లో మంచి ప్రవర్తనను తీసుకువచ్చేందుకు కళాశాలలో, పాఠశాలల్లో అవగాహన కార్యక్రమాన్ని నిర్వహిస్తామని మదనపల్లె డిఎస్పి దర్బార్ కొండయ్యనాయుడు అన్నారు. ఆయన అంగళ్ళులోని ఓపి పోలీస్‌స్టేషన్‌లో స్థానిక విలేకర్లతో మాట్లాడుతూ యువత చెడు అలవాట్లకు లోనుకాకుండా వారిలో మార్పు తీసుకువచ్చేందుకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించేందుకు ప్రణాళికలు రూపొందించినట్లు తెలిపారు. మాదకద్రవ్యాలు, బైక్ రైడింగ్, కళాశాలలో ర్యాగింగ్, ప్రేమ వ్యవహారాలు వంటి దురలవాట్లకు మాపేందుకు ఇలాటికార్యక్రమాలు కళాశాల యజమాన్యాలతో సంప్రదించి సంయుక్తంగా నిర్వహిస్తామని తెలిపారు. డివిజన్‌లో అసాంఘీక కార్యకలాపాలను నిరోదించేందుకు కఠిన చర్యలు తీసుకొంటామని తెలిపారు.

## నీటిట్యాంకు ఏర్పాటు



**కురబలకోట, ఆగస్టు 6 ప్రభాతవార్త :**
తెట్టు పాఠశాలలో విద్యార్థుల తాగునీటి అవసరాల కోసం ఓ ఉపాధ్యాయుడు దివ్యజ్ఞాన సేవాసమితి ఆద్వర్యంలో మంచినీటి ట్యాంకును విరాళంగా ఏర్పాటు చేశారు. ఈ పాఠశాలకు చెందిన విద్యార్థులు, పాఠశాల సిబ్బంది మంచినీటి కోసం అసౌకర్యానికి గురయ్యేవారు. దీనిని దృష్టిలో ఉంచుకొని ఆ పాఠశాలకు చెందిన సాంఘీకశాస్త్ర ఉపాధ్యాయులు చిటికి రాజశేఖర్‌రెడ్డి సహకారంతో దివ్యజ్ఞాన సేవా సహకారంతో తనవంతు నిధులు వెచ్చించి శాశ్వతతాగునీటి ట్యాంకును ఏర్పాటు చేశారు. దీంతో విద్యార్థులకు వెతలు తీరాయి. ఈ సందర్భంగా ఉపాధ్యాయుడు రాజశేఖర్‌రెడ్డిని విద్యార్థులు, సిబ్బంది, విద్యార్థుల తల్లిదండ్రులు అభినందించారు.

## రాష్ట్రస్థాయి షూటింగ్‌బాల్ పోటీలకు వశిష్టస్కూల్ విద్యార్థుల ఎంపిక



**మదనపల్లె, ఆగస్టు 6 ప్రభాతవార్త :**
రాష్ట్రస్థాయి షూటింగ్‌బాల్ పోటీలకు వశిష్టస్కూల్ విద్యార్థులు ఎంపికయ్యారు. పీలేరులో ఆదివారం జరిగిన షూటింగ్‌బాల్ అసోసియేషన్ జిల్లా కార్యదర్శి గౌతమి ఆధ్వర్యంలో జిల్లాజట్లు ఎంపిక జరిగింది. ఈ జట్ల ఎంపికలో 80మంది క్రీడాకారులు ఇందులో పాల్గొనగా జట్టుకు 15మంది చొప్పున ఎంపిక చేశారు. మదనపల్లె వశిష్టస్కూల్ సీబిఎస్‌సి 5మంది సంజయ్, చరణ్‌తేజ, షణ్ముఖ, మోక్షిత్‌మౌళి, మౌనిష్ విద్యార్థులు ఎంపికయ్యారని ప్రిన్సిపాల్ సంధ్యారాణి తెలిపారు. ఈ విద్యార్థులు ఈ నెల 10, 11తేదీల్లో వి.కోటలో జరిగే రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొనున్నట్లు తెలిపారు. ఈ విద్యార్థులను స్కూల్‌ఛైర్మెన్ డాక్టర్ పివిఆర్.గుప్తా, ప్రిన్సిపాల్ సంధ్యారాణ, మేనేజింగ్ ట్రస్ట్, వ్యాయామ ఉపాధ్యాయులు గురుప్రసాద్, గాయత్రిలు అభినందించారు.

## వారం రోజులుగా భోజనాలు పెట్టలేదు

**మదనపల్లె, ఆగస్టు 6 ప్రభాతవార్త:**



ఉన్నఊరిలో బతుకు ఈడ్చలేక విదేశాలకువెళ్ళి డబ్బులు సంపాదించుకొని వస్తానని గంపెడు ఆశతో వెళ్ళిన ఓ వివాహిత అక్కడ వెట్టిచాకిరి చేయలేక వెనక్కి వచ్చేస్తానని ప్రాణం ఉంటే చాలు అదే పదివేలు అనుకొంటానని ఏడ్చుతూ వారం రోజులుగా భోజనం పెట్టలేదని సామాజిక మద్యమాల్లో ఫోస్టు చేసిన వీడియో పలువురిని కంటతడి పెట్టిస్తోంది. నిమ్మనపల్లె పంచాయితీ తురకపల్లెకు చెందిన మస్తాన్‌సైద్‌మాబి దంపతులు కుమార్తె హసీనాబీ(26) స్థానికుడు అయిన హసన్‌వల్లీతో 9సంవత్సరాల క్రితం వివాహమైంది. వీరికి అబ్దుల్ అజీజ్(8), అబ్దుల్‌వాజిద్(6) ఇద్దరు పిల్లలు కలరు. భర్త ఎలక్ట్రికల్ పనులు చేస్తుండేవాడు. హసీనాబీ కూలిపనులకు వెళ్ళేది. తమ బంధువైనా సహీరాభాను(వదిన) కొంతకాలం క్రితం సౌద్ అరేబియాకు ఉపాధికోసం వెళ్ళింది. ఈ క్రమంలో హసీనాబీకి వీజా పంపుతానని ఇక్కడికి వచ్చి బాగా డబ్బు సంపాదించవచ్చునని చెప్పింది. దీంతో అక్కడికి వెలితే నాలుగు రాళ్ళు వెనకేసుకోవచ్చునన్న ఆశతో భర్త, కుటుంబసభ్యులు అనుమతితో జులై 12న రాయచోటీలోని ఏజెంటు సాయంతో సహరాబాను పంపిణీ వీజాపై సౌది అరేబియాలోని రియాజ్‌కు చేరుకొంది. నాలుగురోజుల పాటు వదిన సహరాబానుతో ఉన్న హసీనాభీ వీజా పొందిన ఇంటిలో పనికి వెళ్ళింది. అయితే 8మంది కుటుంబసభ్యులు ఉండగా, మూడు బెడ్‌రూములు, బాత్‌రూము, ఒకహాలు, ఒక చికెన్‌సెంటర్‌తో కూడిన పెద్ద ఇంటిలో పనిచేయడం హసీనాబీకి కష్టతరంగా మారింది. అంతేకాకుండా ఉదయం 9గంటల నుంచి మరుసటి రోజు తెల్లవారుజాము వరకు ఇంటిలో పనులు చేయాల్సి వచ్చేంది. కేవలం రెండు, మూడు గంటలు విశ్రాంతితో పనులు చేయలేకపోయిన సదరు యజమాని ఇంటిలో వేధింపులు ఆగలేదు. కనీసం మూడు పూటలు తిండి పెట్టకపోవడంతో అనారోగ్యంకు గురై తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటోంది. బతుకుదెరువుకోసం వచ్చి బతకలేక ఇక్కడే చనిపోతానామోనని భయపడుతోంది. చేసేది లేక, వెనక్కి వెళ్ళలేక తమ గోడును సోషల్‌మీడియా రూపంలో స్వదేశానికి పంపి దుక్కిస్తోంది.

**లోకేష్ స్పందన నేడు,**

**రేపు ఇండియాకు నిమ్మనపల్లె హసీనాబీ :**
ఇటీవల సౌదీ అరేబియాలో తమ కష్టాలను మీడియా రూపంలో కుటుంబసభ్యులకు తెలపడం, కుటుంబసభ్యులు స్థానిక ఎమ్మెల్యే షాజహాన్‌బాషా, మంత్రి నారాలోకేష్‌ల దృష్టికి తీసుకెళ్ళడంతో వీరు స్పందించి నేడు, రేపు బాధితురాలు ఇండియాకు చేరనున్నట్లు కుటుంబసభ్యులకు అభయమిచ్చారు.

## 3191 అసంపూర్తి ఇళ్లు వంద రోజుల్లో పూర్తి చేయాలి : హౌసింగ్ ఇన్‌ఛార్జి

**తంబళ్లపల్లె, ఆగస్టు 6, ప్రభాతవార్త:**



తంబళ్లపల్లె నియోజకవర్గ పరిధిలోని అసంపూర్తిగా ఉన్న పక్కా గృహాల నిర్మాణాలు వంద రోజుల్లోపు పూర్తి చేయాలని హౌసింగ్ డీఈ వెంకటరెడ్డి సిబ్బందిని ఆదేశించారు. మంగళవారం ఆయన తంబళ్లపల్లె మండలంలోని లే అవుట్‌లో అసంపూర్తిగా ఉన్న పక్కా గృహాలను పరిశీలించారు. పక్కా గృహాల లబ్ధిదారులను చైతన్య పరిచి గృహ నిర్మాణం వేగవంతం చేయాలని ఇందుకు సచివాలయ ఉద్యోగుల సహకారం తీసుకోవాలని సూచించారు. హౌసింగ్ కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. 3191 పక్కా గృహాలు అసంపూర్తిగా ఉన్నాయని వాటిని త్వరగా పూర్తి చేయాలన్నారు. ఇంజినీరింగ్ అసిస్టెంట్లు సచివాలయాల పరిధిలో ఉద్యోగుల సహకారంతో లబ్ధిదారులను పిలిపించి నిర్మాణాలు పూర్తి కావడానికి ఒప్పించాలన్నారు. పక్కా గృహాలు లేని లబ్ధిదారుల నుంచి దరఖాస్తులు తీసుకోవాలని సూచించారు. ఆయన వెంట ఏఈ సుజాత, చక్రపాణిరెడ్డి, ఇంజినీరింగ్ అసిస్టెంట్లు శేషాద్రి తదితరులు పాల్గొన్నారు.

## ఈనెల 9న ఉపాధి హామీ పనులపై బహిరంగ సభ

**తంబళ్లపల్లె, ఆగస్టు 6, ప్రభాతవార్త:**
తంబళ్లపల్లె మండలంలో ప్రభుత్వ ఆదేశాల మేరకు ఏప్రిల్ 1 2023 నుంచి మార్చి 31 2024 వరకు జరిగిన మహాత్మ గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో జరిగిన పనులపై 18వ విడత సామాజిక తనిఖీ నిర్వహించి ప్రకటించిన తేదీలలో గ్రామ పంచాయతీలలో గ్రామ సభలు పూర్తి చేశారు. ఈనెల 9వ తేదీన ఉదయం 9 గంటలకు ఉపాధి హామీ భవనం ఆవరణలో బహిరంగ సమావేశం జరుగుతుందని మండలంలోని ప్రజా ప్రతినిధులు, ఎంపీటీసీలు, అధికారులు, ఉపాధి హామీ సిబ్బంది, లబ్ధిదారులు హాజరు కావాలని ఏపీవో ఒక ప్రకటనలో తెలిపారు.

## బైక్ ప్రమాదాల నివారణకు హెల్మెట్ శ్రీరామరక్ష

**కడప కార్పొరేషన్, ఆగస్టు 6, ప్రభాతవార్త:**



బైక్ ప్రమాదాలను నివారించడానికి కడప జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో హెల్మెట్ ధరించడంపై అవగాహన ర్యాలీని డిప్యూటీ చీఫ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ ఫ్యాక్టరీస్ కె.కృష్ణమూర్తి ప్రారంభించారు. షిరిడీ సాయి ఎలక్ట్రికల్స్ సంస్థ సహకారంతో కడప సంధ్య సర్కిల్‌లో బైక్ రైడర్స్‌కు హెల్మెట్ సంబంధించిన అవగాహన కల్పించారు. హెల్మెట్ లేకుండా బైకులను నడిపితే ప్రమాదాలు ఎలా సంభవిస్తాయో? వాటిని ఎలా నివారించాలో ప్రజలకు వివరించారు. కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీలో భాగంగా ప్రజలకు ఇలాంటి అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేస్తున్నట్లు షిరిడీ సాయి ఎలక్ట్రికల్స్ మేనేజ్‌మెంట్ ప్రతినిధులు తెలిపారు. ముందు ముందు ప్రజలకు ఇలాంటి అవగాహన కార్యక్రమాలు మరిన్ని చేపట్టనున్నట్లు షిరిడీ సాయి ఎలక్ట్రికల్స్ సంస్థ ప్రతినిధులు తెలిపారు. హెల్మెట్ ధరించకుండా బైకులు నడుపుతున్న దాదాపు 200 మందికి అధికారి కృష్ణమూర్తితో కలిసి హెల్మెట్లు పంపిణీ చేశారు. ఎస్ఎస్ఈఎల్ ఉద్యోగులు, షిరిడీ సాయి ఎలక్ట్రికల్స్ సంస్థకు సంబంధించిన ఉద్యోగులు పాల్గొన్నారు.

## తహాశీల్దార్ కార్యాలయం ఆకస్మిక తనిఖీ

**కురబలకోట, ఆగస్టు 6 ప్రభాతవార్త:**



మదనపల్లె సబ్‌కలెక్టర్ మేఘస్వరూప్ కురబలకోట తహాశీల్దార్ కార్యాలయాన్ని మంగళవారం సాయంత్రం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కార్యాలయంలో పలు రికార్డులను పరిశీలించారు. ఆన్‌లైన్ వివరాలను సిబ్బందిని అడిగి తెలుసుకొన్నారు. ప్రజాసమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించే దిశగా సిబ్బంది చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. సిబ్బంది హాజరు పట్టికను పరిశీలించారు. డిటి నవీన్, ఆర్ఐ సుగుణ, విఆర్ఓలు ఉన్నారు. మండలంలోని ముదివేడు వద్ద ఉన్న కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాన్ని ఆయన సందర్శించారు. విద్యార్థులను మధ్యాహ్న భోజనం, విద్యాబోధనపై తదితర అంశాలపై సబ్‌కలెక్టర్ విచారించారు. ఈ పాఠశాలలో ఇటీవల ముగ్గరు విద్యార్థినిలు ఆత్మహత్యాయత్నానికి పాల్పడిన విషయం విధితమే. ఈ సంఘటనపై సబ్‌కలెక్టర్ ఆరాతీశారు.

## సీనియర్లు జూనియర్లను స్నేహితులుగా భావించాలి

**మదనపల్లె డిఎస్‌పి దర్బార్ కొండయ్య నాయుడు**

**మదనపల్లె, ఆగస్టు 6 ప్రభాతవార్త :**



సీనియర్ ఇంజనీరింగ్ విద్యార్థులు కళాశాలకు కొత్తగా వచ్చే జూనియర్ విద్యార్థుల పట్ల స్నేహభావంతో మెలిగి స్వాగతించాలని మదనపల్లె డిఎస్‌పి దర్బార్ కొండయ్య నాయుడు తెలిపారు. రూరల్ మండలంలోని పుంగనూరు రోడ్డులోని ఆదిత్య ఇంజనీరింగ్ కళాశాలలో మంగళవారం యాంటీర్యాగింగ్, యాంటి డ్రగ్స్ కంట్రోల్ అవైర్‌నెస్ ప్రోగ్రాం నిర్వహంచారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా హాజరైన డిఎస్‌పి మాట్లాడుతూ విద్యార్థులు డ్రగ్స్ వాడరాదని దాని వల్ల ఆరోగ్యం క్షీణించి భవిష్యత్తు అందకారంగా మారుతుందన్నారు. అదే విధంగా కళాశాలలో ర్యాగింగ్‌కు పాల్పడితే జైలుశిక్ష అనుభవించాల్సి వస్తుందన్నారు. విద్యార్థులు అందరితో ర్యాగింగ్ చేయమని, డ్రగ్స్ వాడరాదని వాగ్దానం చేయించారు. ఆదిత్య కళాశాల డ్రగ్స్ రహిత, ర్యాగింగ్ రహిత కళాశాల అని అభినందించారు. డైరెక్టర్ డాక్టర్ ఎస్.రామలింగారెడ్డి మాట్లాడుతూ ప్రతి విద్యార్థి చెడుఅలవాట్లకు దూరంగా ఉండాలన్నారు. తల్లిదండ్రుల ఆశయసాధన కోసం కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సర్కిల్ ఇన్స్‌పెక్టర్ శేఖర్, హెడ్‌కానిస్టేబుల్ రామ్మూర్తి, అధ్యాపకులు పాల్గొన్నారు.

## ఫైల్స్ దహనం కేసులో నిగ్గు తేల్చాలి

**కాంగ్రెస్ నియోజకవర్గ నాయకులు రెడ్డిసాహెబ్**

**మదనపల్లె, ఆగస్టు 6 ప్రభాతవార్త:**



సబ్‌కలెక్టరేట్‌లో గతనెల 21న జరిగిన దస్త్రాల దహనం కేసులో నిందితులుగా ఉన్నవారిని కఠినంగా శిక్షించాలని కాంగ్రెస్ నియోజకవర్గ నాయకులు రెడ్డిసాహెబ్ డిమాండ్ చేశారు. మంగళవారం ఆయన సబ్ కలెక్టరేట్ కార్యాలయం వద్ద కాంగ్రెస్ నాయకులతో కలసి నిరసనలు వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడతూ దస్త్రాల దహనం కేసులో విచారణ నిమిత్తం డిజిపి, సిఐడి చీఫ్, రెవెన్యూ కార్యదర్శిలు వచ్చి దర్యాప్తు చేశారన్నారు. అయితే ఇంత వరకు నిందితులను అరెస్టు చేసిన దాఖలాలు లేవన్నారు. ఫైళ్ళు దహనం చేసిన దోసులను తొందరగా గుర్తించి కఠినంగా శిక్షించాలని, అదే విధంగా భూబాధితులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. కబ్జాదారుల కోరల్లో భూములు కోల్పోయిన వారికి న్యాయం చేయాలని కోరారు. అనంతరం సబ్‌కలెక్టర్ కార్యాలయం ఏఓకు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు మహబూబ్‌బాషా, నాగరాజు, సురేంద్రరెడ్డి, మీనాకుమారి పాల్గొన్నారు.

## అసాంఘీక కార్యకలాపాలపై ఉక్కుపాదం

**మదనపల్లె, ఆగస్టు 6 ప్రభాతవార్త :**
అసాంఘీక కార్యకలాపాలపై ఉక్కుపాదం మోపుతానని నూతన్ సిఐ చాంద్‌బాషా తెలిపారు. సిఐగా చాంద్‌బాషా మంగళవారం బాధ్యతలు స్వీకరించారు. కర్నూల్ రేంజ్ డిఐజి కోయప్రవీన్ కుమార్ నాలుగు రోజుల క్రితం సిఐల బదిలీల, నియామక ఉత్తర్వులు జారీ చేశారు. ఇక్కడ సిఐగా పనిచేసిన వల్లిబాషా జిల్లాలోని రాయచోటి హెడ్‌క్వార్టర్స్‌లో రిపోర్డు చేసుకోవాలని ఆదేశించారు. ఆయన స్థానంలో సిఐ ప్రసాద్‌ను నియమించారు. వారంరోజుల్లోనే సిఐ ప్రసాద్‌ను బదిలీ చేసి వన్‌టౌన్ సిఐగా చాంద్‌బాషాను నియమించారు.

## పాఠశాలల యాజమాన్య కమిటీ ఎన్నికలపై సమావేశం

**రామసముద్రం, ఆగస్టు 6 ప్రభాతవార్త :**
మండలంలోని ప్రాథమిక, ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలల హెచ్ఎంలకు ఈనెల 8న యాజమాన్య కమిటీలకు ఎన్నికల నిర్వహించాలని జిల్లా విద్యాశాఖాధికారి శ్యాంప్రసాద్‌రెడ్డి నుంచి ఉత్తర్వులు వచ్చినట్లు ఎంఈఓ హేమలత తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓతో పాటు ఎంఈఓ 2 ఆంజినేయులు, హెచ్ఎంలు పాల్గొన్నారు.

# తల్లి పాలపై అవగాహన

దువ్వూరు, ఆగస్టు 06, ప్రభాతవార్త:



మండల కేంద్రమైన దువ్వూరులోని ఆరోగ్య కేంద్రం నందు వైద్యాధికారి డాక్టర్ హేమలత, డాక్టర్ రోషిణిల ఆధ్వర్యంలో ఆశా డే మీటింగ్ నందు తల్లిపాలపై అవగాహణ కార్యక్రమం నిర్వహించారు. తల్లి పాలు అమృతం అని, టీకాలాగా పనిచేయడం జరుగుతుందని తెలిపారు. బిడ్డ పుట్టిన గంటకే తల్లి పాలు బిడ్డకు తాపించాలని తెలిపారు. బిడ్డకు ఎలాంటి అంటు వ్యాధులు, వాంతులు, విరేచనాలు, నిమోనియా లాంటి వ్యాధులు రాకుండా తల్లి పాలు కాపాడుతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది, ఆరోగ్య విస్తరణ అధికారి పి.రాజగోపాల్, ఆశ నోడల్ ఆఫీసర్ శాంతకుమారి, సూపర్‌వైజర్ సువర్ణ, ఆరోగ్య కార్యకర్తలు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

# వైభవంగా హనుమంతునికి విశేష పూజలు





బద్వేలు అర్బన్, ఆగస్టు 6 ప్రభాతవార్త :

పట్టణంలోని సిద్దవటం రోడ్డులోని శ్రీ మహాలక్ష్మి గోదాదేవి సమేత శ్రీ వేంకటేశ్వర మరియు అభయాంజనేయ స్వామి దేవాలయంలో ఆలయాపూజారి వీరేశాచార్యులు ఆధ్వర్యంలో తెల్లవారు జామున కుంకుమార్చన,అభిషేకం, ఆకుపూజ, పలు రకాల విశేష పూజలు నిర్వహించారు. ఇందులో ప్రత్యేక ఉభయదాతలుగా తుమ్మలపెంట సురేష్‌బాబు, సతీమణి జయప్రదాదేవి అలాగే కందుకూరి పీరయ్య, సతీమణి జయలక్ష్మి కుటుంబసభ్యుల ఆద్వర్యంలో స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం నాలుగు రోడ్ల కూడలిలో ప్రసన్నాంజనేయ స్వామి దేవాలయంలో కుంకుమార్చన, సింధూర పూజతో పాటు పలు రకాల పూజలను ఆలయ పూజారి జయసింహ శర్మ ఆధ్వర్యంలో శాస్త్రోక్తంగా నిర్వహించారు. ప్రత్యేక ఉభయదాతలుగా పబ్బతి సత్యనారాయణ, సతీమణిశ్రీదేవి, పైడిమర్రి సురేష్‌బాబు, కనమర్లపూటి జయరాములతోపాటు ప్రత్యేక ఉభయదాతలకు ప్రత్యేక పూజలు నిర్వహించి ప్రతే ్యక పూజలు నిర్వహించారు. శ్రావణమాసం మొదటి మంగళవారం సందర్భంగా తెల్లవారుజామునుంచే పలు ఆలయాలలో భక్తులు పోటెత్తి స్వామివారిని దర్శించుకున్నారు. ఆలయానికి వచ్చిన భక్తులకు కమిటి సభ్యులు తీర్థ ,ప్రసాదాలు అందించారు.

# ప్రభుత్వాలు మారినా మారని కాంట్రాక్టర్ తీరు

కడప కార్పొరేషన్, ఆగస్టు 6, ప్రభాతవార్త:



గత 20 ఏళ్లుగా రిమ్స్ కాంట్రాక్టు చేస్తూ రిమ్స్ సర్వజన ఆసుపత్రిలో పాగా వేసి కనుసన్నల్లో పెట్టుకొని కోట్లకు పడగలెత్తారని బీజేవైఎం జిల్లా అధ్యక్షులు బొమ్మన విజయ్ ఆరోపించారు. ప్రభుత్వాలు మారినా లాభియింగ్ చేసుకుంటూ గత 20 ఏళ్లుగా రిమ్స్‌లో పాతుకు పోయాడని అలాంటి వారిని కాంట్రాక్ట్ నుంచి తప్పించి రిమ్స్‌కు కొత్త కాంట్రాక్టరును టెండర్ల ద్వారా పిలవాలన్నారు. రిమ్స్ కాంట్రాక్టర్‌పై రాష్ట్ర వైద్య శాఖామంత్రి సత్యకుమార్‌కు ఫిర్యాదు చేస్తామని తెలిపారు. మంగళవారం కడప రిమ్స్ సర్వజన ఆసుపత్రిని బీజేపీవైఎం జిల్లా అధ్యక్షులు బొమ్మన విజయ్, బీజేవైఎం నాయకులు సందర్శించారు. ఈ సందర్భంగా విజయ్ మాట్లాడుతూ వైసీపీ అధినేత వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి ఫొటోలు వెంటనే తొలగించాలని డిమాండ్ చేశారు. ప్రధాని మోదీ, సీఎం చంద్రబాబునాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్ ఫొటోలు పెట్టాలని కోరారు. సదరు కాంట్రాక్టరు రిమ్స్‌ను పరిశుభ్రంగా ఉంచలేదని విమర్శించారు. ఆరోగ్యాన్ని కాపాడుకోవాల్సిన ప్రజలు అక్కడికి వచ్చి ఇబ్బందులు పడుతున్నారన్నారు. రిమ్స్ సెక్యూరిటీ దగ్గర నుంచి రిమ్స్ ఆర్ఎంఓ సూపరింటెండెంట్ వరకు ఆ కాంట్రాక్టర్ కనుసన్నల్లో పనిచేస్తున్నారని ఆరోపించారు. రిమ్స్ కాంట్రాక్ట్ రద్దు చేయాల్సిన అవసరం ఉందన్నారు. రిమ్స్ కాంట్రాక్ట్ కొత్త వారికి ఇవ్వాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో బీజేవైఎం జనరల్ సెక్రటరీ సురేంద్ర, అశోక్‌రెడ్డి, ఉపాధ్యక్షులు ప్రవీణ్ నాయుడు, ట్రెజరర్ శ్రీకాంత్, సోషల్ మీడియా కన్వీనర్ సాయి ఈశ్వర్, బీజేవైఎం నాయకులు వినోద్‌రెడ్డి, వెంకట్, షణ్ముఖ్‌రెడ్డి, దినేష్, మరి కొంత మంది పాల్గొన్నారు.

# పెద్దరంగాపురంలో అంకాలమ్మ ఆలయ ప్రతిష్ఠ మహోత్సవం

- నేటి నుండి మూడు రోజుల పాటు ప్రత్యేక పూజలు - గ్రామస్థుల చందాలతోనే చేపట్టిన ఆలయ నిర్మాణం - 9న బండలాగుడు పోటీలు, బుర్రకథ



పులివెందుల, ఆగస్టు 6, ప్రభాతవార్త ః

పులివెందుల మున్సిపాలిటీ పరిధిలోని పెద్దరంగాపురం గ్రామంలో శ్రీఅంకాలమ్మ తల్లి నూతన దేవస్థానం, విగ్రహ, ధ్వజ, శిఖర, కలశ, నాగప్రతిష్ఠ మహోత్సవాలు నేటి నుండి జరగనున్నాయి. ఎండోమెంట్ సహకారం లేకుండానే గ్రామస్థులందరు చందాలు వేసుకుని దాదాపు రూ.50లక్షలకు పైగా వ్యయంతో కన్నుల విందుగా దేవస్థాన నిర్మాణ పనులను చేపట్టడం విశేషం. గ్రామంలోని ప్రతి ఒక్కరు ఆలయ నిర్మాణానికి సహాయ సహకారాలు అందించారు. నేటి నుండి ఈనెల 9వ తేదీ వరకు మూడు రోజుల పాటు ఈ ప్రతిష్ఠ మమోత్సవ కార్యక్రమం జరగనుంది. నేడు ఉదయం గణపతిపూజతో ప్రతిష్ఠ మహోత్సవం ప్రారంభమవుతుంది. పుణ్యాహవచనం, కంకణధారణ, ఋత్విక్‌కరణ, పంచగవ్య ప్రాసన, కలశస్థాపన, యంత్రాభిషేకం, మంత్రపుష్పం, మహా మంగళహారతి, తీర్థప్రసాద వినియోగం, సాయంత్రం నవగ్రహారాధన, అగ్నిప్రతిష్ఠ, దీక్షాహోమం, శ్రీసూకత్తహోమం, జలాధివాసం, మహామంగళ హారతి, తీర్థప్రసాద వినియోగంతో మొదటిరోజు పూజా కార్యక్రమాలు జరగనున్నాయి. రెండురోజు ఉదయం కలశారాధన, షోడషోపచరపూజ, మహా స్నపణము, దుర్గాసూక్తి హోమం నిర్వహించిన అనంతరం అమ్మవారి గ్రామోత్సవం నిర్వహించబడును. సాయంత్రం ఆదిత్య దిననవగ్రహ హోమం, మూల మంత్ర హోమం, వాస్తుహోమం, శయ్యాధివాసం, మంత్రపుష్పం, తదితర పూజా కార్యక్రమాలు జరుగును. మూడోరోజు ఉదయం 7.53నిమిషాలకు బింబప్రతిష్ఠ, ధ్వజ, కలశ, నాగ ప్రతిష్ఠ నిర్వహించిన అనంతరం అమ్మవారికి ప్రాణప్రతిష్ఠ నిర్వహించి గోదర్శనం, ప్రతిష్ఠాహోమం, పూర్ణాహుతి, కలశ ఉద్యసనం నిర్వహించబడును. మొదటిరోజు ఏడవ తేదీ రాత్రి పార్వతి పరమేశ్వరుల కల్యాణం బుర్రకథ, 8వ తేదీ రెండో రోజు రాత్రి చెక్కభజన గురువు సాంబశివుడు ఆద్వర్యంలో గ్రామంలోని పిల్లలు నేర్చుకున్న బృందంచే గజ్జలపూజ కార్యక్రమం జరుగును. గ్రామంలో మూడు రోజుల పాటు గ్రామస్థుల సహాయ, సహకారాలతో అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని గ్రామపెద్దలు తెలిపారు. మహోత్సవ కార్యక్రమానికి చుట్టుపక్కల గ్రామస్థులు, భక్తులు పాల్గొని విజయవంతం చేయాలని గ్రామపెద్దలు కోరారు.

**9న బండలాగుడు పోటీలు :**

శ్రీఅంకాలమ్మ తల్లి ఆలయ ప్రతిష్ఠ మహోత్సవం సందర్భంగా గ్రామ పెద్దల సహకారాలతో ఎద్దులచే బండలాగుడు పోటీల కార్యక్రమాన్ని ఈనెల 9వ తేదీ శుక్రవారం గ్రామంలో నిర్వహించనున్నారు. మొదటి బహుమతి రూ.60వేలు, ద్వితీయ బహుమతి రూ.40వేలు, తృతీయ బహుమతి రూ.30వేలు, నాల్గో బహుమతి రూ.20వేలు, ఐదవ బహుమతి రూ.15వేలు, ఆరో బహుమతి రూ.10వేలు, ఏడో బహుమతి రూ.8వేలు, ఎనిమిదవ బహుమతి రూ.6వేలు, తొమ్మిదో బహుమతి రూ.5500, పోటీలు పాల్గొన్న ప్రతి కాడికి రూ.5వేలు కన్సొలేషన్ బహుమతిని అందించనున్నారు. ఈ ఎద్దుల పోటీలకు యాంకర్‌గా చిరంజీవి వ్యవహరించనున్నారు. ఈ కార్యక్రమాల నిర్వహణకు సంబంధించి ఏర్పాట్లు అన్నింటినీ గ్రామస్థులు పూర్తి చేశారు.




# అన్ని దానాల కల్లా రక్తదానం గొప్పది



కలికిరి, ఆగస్టు 6, ప్రభాతవార్త:

సమాజంలో అన్ని దానాల కన్నా రక్తదానం గొప్పదని మదనపల్లె డివిజన్ సబ్ కలెక్టర్ మేఘ స్వరూప్ అన్నారు. మంగళవారం కలికిరి జేఎన్‌టీయూ కళాశాలలో ప్రిన్సిపల్ డా.వెంకటేశ్వరరావు ఆదేశాల మేరకు ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం కోఆర్డినేటర్ డా.అపర్ణ ఆధ్వర్యంలో నిర్వహించిన రక్తదాన శిబిరాన్ని సబ్ కలెక్టర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు రక్తదానం చేసేందుకు ముందుకు రావడం అభినందనీయమన్నారు. అదే విధంగా రక్తదానం వల్ల అత్యవసర పరిస్థితుల్లో ఇబ్బందుల్లో ఉన్న వ్యక్తులను కాపాడడం ఎంతో అదృష్టమన్నారు. విద్యార్థులు విద్యార్థి దశ నుంచే అలవరుచుకోవడం మంచిదన్నారు. కష్టపడి చదవి గురువులకు, తల్లిదండ్రులకు పేరు ప్రతిష్టలు తేవాలన్నారు. ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ డా.అపర్ణ మాట్లాడుతూ ఇప్పటికే ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ద్వారా అనేక సేవా కార్యక్రమాలు చేపట్టడం జరిగిందన్నారు. రక్తదాన శిబిరంలో అధిక సంఖ్యలో విద్యార్థులు పాల్గొని రక్తదానం చేయడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. రక్తదానం చేసిన విద్యార్థులకకు సర్టిఫికెట్లు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ డా. వెంకటేశ్వరరావు జిల్లా రెడ్‌క్రాస్ అధికారి రాజశేఖర్‌రెడ్డి, డా.సనా ఆయేషా, ప్రొఫెసర్ రంగజనార్ధన్, ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్లు రేవతి, కేశవరెడ్డి, నూరుమహ్మద్, ప్రవీణ్, రజని, డిస్‌పెన్సరీ సిబ్బంది లావణ్య, చాన్‌బాషా, విద్యార్థులు పాల్గొన్నారు.

## పులివెందుల ప్రాంత అభివృద్ధికి

# ఎక్కువ నిధులు తెప్పిస్తాం



వేంపల్లె, ఆగస్టు 6, ప్రభాతవార్త ః

పులివెందుల ప్రాంత అభివృద్ధికి ప్రభుత్వం నుం డి ఎక్కువ నిధులు తెప్పిస్తామని పట్టభద్రుల ఎమ్మెల్సీ భూమిరెడ్డి రామగోపాల్‌రెడ్డి అన్నారు. పులివెందులని యోజకవర్గంతో పాటు వేం పల్లె మండల అభివృద్ధి సం క్షేమం కోసం అధికారులు, ప్రజాప్రతినిధులందరు కలిసి పనిచేయాలని ఎమ్మె ల్సీ తెలిపారు. మంగళవారం వేంపల్లెలోని వైఎస్ఆర్ సభా భవనంలో ఎంపీపీ లక్ష్మిగాయత్రి అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఆయా శాఖల వారిగా సమీక్ష నిర్వహించారు. పులివెందుల నియోజకవర్గంలోని అన్ని సంక్షేమ కార్యక్రమాలు జరుగుతాయన్నారు. నియోజకవర్గంలోని ఆయా గ్రామాల్లో మంజూరైన 8 సబ్‌స్టేషన్లను కూడా పూర్తి చేసేందుకు కృషిచేస్తామన్నారు. అవినీతిపై ఫిర్యాదు చేస్తే విచారణ చేస్తామన్నారు. అభివృద్ధి నిరంతర ప్రక్రియ కాబట్టి ఆటంకం అనేది ఉండదని, త్వరలోనే వేంపల్లెలో నిర్మించిన ఆర్టీసీ బస్టాండును ప్రారంభిస్తామని చెప్పారు. అలిరెడ్డిపల్లె హైలెవెల్ వంతెనను త్వరితగతిన పూర్తి చేసేందుకు కాంట్రాక్టరుపై ఒత్తిడి తెచ్చి పూర్తి చేయడం జరిగిందన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో పంచాయతీ కార్యదర్శులు పర్యటించి పారిశుద్ధ్యపై ప్రత్యేక దృష్టి పెట్టాలని ఎమ్మెల్సీ రామగోపాల్‌రెడ్డి ఆదేశించారు. పాపఘ్నినదిలో నీరు ఉన్నప్పటికీ వేంపల్లె పట్టణ ప్రజలకు తాగునీరు సరఫరా చేయకపోవడం దారుణమని సభ్యులు ఎమ్మెల్సీ దృష్టికి తెచ్చారు. తాగునీటి మోటర్లకు విద్యుత్‌లైన్లు వేసి తాగునీటి కోసం టౌన్‌ఫీడరు కరెంటు సరఫరా చేయాలని విద్యుత్ అధికారులను జడ్పీటీసీ రవికుమార్‌రెడ్డి కోరారు. రూ.1.20కోట్లతో రైతుబజారును నిర్మించారని, వాటికి పంచాయతీ అధికారులు సహకరించాలని పంచాయతీ కార్యదర్శి సుబ్బారెడ్డిని ఎమ్మెల్సీ ఆదేశించారు. రైతు బజారులో విద్యుత్‌లైట్లు కూడా వేయాలన్నారు. రైతుబజారును త్వరలో ప్రారంభం చేయాలని సూచించారు. రైతు బజారు నిర్మించింది రైతుల కోసమేనని, దళారుల కోసం కాదన్నారు. పంటనష్టపరిహారం కోసం ప్రతి రైతు ఈక్రాప్ చేయాలని వ్యవసాయ అధికారి రాజేంద్రప్రసాద్ కోరారు. కౌలు రైతులకు 350కార్డులు పంపిణీ చేశామన్నారు. మండల వ్యాప్తంగా సబ్సిడీపైపుల కోసం రైతులు డిడిలు తీశారని, సబ్సిడీ పైపులు మంజూరు కాలేదని, కాబట్టి పైపులు ఇప్పించే ప్రయత్నం చేయాలని జడ్పీటీసీ సభ్యుడు రవికుమార్‌రెడ్డి కోరారు. 650మంది రైతులు డబ్బులు వెనుక్కు ఇవ్వడమా, లేక పైపులు ఇవ్వడమా అనేది ప్రభుత్వం దృష్టికి తీసుకుని వెళ్తామని ఎమ్మెల్సీ చెప్పారు. 2019 విధానాన్ని అమలు చేసి రైతులే బీమా డబ్బులు చెల్లించుకునే విధంగా జరుగుతుందని, ప్రభుత్వం ప్రభుత్వమే పంటలకు బీమా చెల్లిస్తోందన్నారు. ఫామ్‌హౌస్‌ల నిర్మాణం కోసం రూ.4లక్షల నుండి రూ.7లక్షలకు పెంచాలని జడ్పీటీసీ కోరారు. రోడ్డు పనులు నిలిచిపోవడంతో దుమ్ముధూళితో ప్రజలు అల్లాడుతున్నారని ఎంపీటీసీ భారతి చెప్పారు. రూ.10.50కోట్ల మేర బిల్లులు పెండింగ్‌లో ఉన్నందున సంబంధిత కాంట్రాక్టరు వెళ్లిపోవడం జరిగిందని ఏఈ వెంకట రమణ వివరించారు. డ్రైనేజీ, రోడ్లపై కాంట్రాక్టర్లతో చర్చించడం జరిగిందని ఎమ్మెల్సీ అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

# కన్నుల పండువగా మంగళగౌరివ్రతం

బద్వేలు అర్బన్, ఆగస్టు 6 ప్రభాతవార్త :

పట్టణంలోని పోలీసుస్టేషన్ ఆవరణలో వెలసిన కనకదుర్గ అమ్మవారి ఆలయంలో శ్రావణమాసం పురస్కరించుకుని మంగళవారం ఆలయపూజారి ప్రదీప్‌కుమార్ శర్మ ఆధ్వర్యంలో మంగళగౌరి వ్రతాన్ని నిర్వహించారు. ఇందులో భాగంగా అమ్మవారిని దర్శించుకునేందుకు ఉదయం నుంచి మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని తమ భక్తిని చాటుకున్నారు. అలాగే అమ్మవారికి కాయ, కర్పూరం సమర్పించుకున్నారు. వ్రతం అనంతరం మధ్యాహ్నం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. అన్నదాన కార్యక్రమం వద్ద భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా ఆలయ కమిటి సభ్యులు సబ్‌జైలు సూపరింటెండెంట్ శ్రీహరి, పబ్బతి చంద్రశేఖర్, నాగభూషణం, దర్శి సుబ్బరాజ, ఊరిబిండి అశోక్‌కుమార్‌రెడ్డి, మనోహర్‌రెడ్డి, బిజివేముల రవిచంద్రారెడ్డిలు చర్యలు చేపట్టారు.

# శ్రీనిధి రుణాలతో మహిళా సంఘాలు ఆర్థికాభివృద్ధి

– శ్రీనిధి మేనేజర్ అమరావతి

తంబళ్లపల్లె, ఆగస్టు 6, ప్రభాతవార్త:



తంబళ్లపల్లె నియోజకవర్గంలోని వెలుగు మహిళా సంఘాల సభ్యుల శ్రీనిధి రుణాలతో లబ్ధి పొంది ఆర్థికాభివృద్ధి సాధించాలని శ్రీనిధి మేనేజర్ అమరావతి కోరారు. మంగళవారం మండలంలోని శ్రీనిధి లబ్ధిదారుల మహిళా సంఘాల సభ్యులతో సమీక్ష జరిపారు. రుణాలు పొందిన మహి ళా సంఘాల సభ్యులు పాడియావులు పెంపకం, గొర్రెలు పెంపకం, మేకలు, నాటుకోళ్ల పెంపకం, చిల్లరకొట్టు, పండ్ల వ్యాపారం, పూల వ్యాపారం, కూరగాయలు తదితర వ్యాపారాలలో రాణించాలన్నారు. ఏపీఎం గంగాధర్ మాట్లాడుతూ తంబళ్లపల్లె మండల వెలుగు సమాఖ్యకు మహర్ధశ పట్టిందని సంఘ సభ్యులకు బ్యాంకు రుణాలు పొదుపు రుణాలు ఉన్నతి రుణాలకు తోడుగా శ్రీనిధి రుణాలు మంజూరు కావడం సంఘాల అదృష్టమని ఈ రుణాలు సద్వినియోగం చేసుకొని భవిష్యత్తులో మహిళలు మహారాణులుగా పురుషులతో సమానంగా తలెత్తుకొని జీవించాలని ఆకాంక్షించారు. ఈ సమావేశంలో సీసీలు ధనలక్ష్మి, అంశీరాబేగం, భద్రయ్య, సంఘ మిత్రలు, మహిళా సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

# 7,8 తేదిలలో జరిగే ప్లీనరీ సమావేశం జయప్రదం చేయండి

బ్రహ్మంగారిమఠం, ఆగస్టు 6 (ప్రభాతవార్త):



ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ఈ నెల 7,8 తేదిలలో కడపజిల్లాలో జరిగే ప్లీనరీ సమావేశాన్ని జయప్రదం చేయాలని ఎస్ఎఫ్ఐ సహాయ కార్యదర్శి ఎర్రంపల్లి అజయ్ పేర్కొన్నారు. ఈ మేరకు ఆయన మంగళవారం ఎస్సీ బాలికల వసతిగృహంలో కరపత్రాన్ని విడుదల చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఈ సమావేశంలో అద్యయనం, పోరాటం, అనే నినాదంతో విద్యార్థుల పక్షాన పోరాడుతూ ఉందని, కావున విద్యార్థుల పక్షాన జరిగే ఈ సమావేశాన్ని ఉద్దేశించి విద్యార్థులు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు కేజీ నుంచి పీజీ వరకు విద్యార్థులను విద్యకు దూరం చేసే విధంగా చట్టాలను చేస్తోందని, కావున రాబోయే రోజులలో విద్యార్థులందరూ కలిసి జీవో నెం.77,117 తక్షణమే రద్దు చేయాలని ప్రభుత్వ విదానాలను కాపాడాలని తదితర అంశాలపై ఈ ప్లీనరీలో చర్చించనున్నట్లు ఆయన తెలిపారు.అలాగే కేంద్ర,రాష్ట్రప్రభుత్వాలు యూనివర్సిటీ నిధులు, స్టీల్ ప్లాంట్ ఏర్పాటు విషయంలో నిర్లక్ష్యంగా ఉందని, రాబోయే రోజులలో పెద్ద ఎత్తున ఆందోళనకు తాము సిద్దంగా ఉన్నామన్నారు. ఈ కార్యక్రమంలో హాస్టల్ కమిటి సభ్యులు , అధ్యక్ష, కార్యదర్శ వర్షిణి, శ్రీవిద్య, ఉపాధ్యక్షురాలు కళ్యాణి, మణికుమారి, లక్ష్మిదేవి, సాయి, కమిటి సభ్యులు పల్లవి, లక్ష్మి, మారుతి పాల్గొన్నారు.

# ప్రభుత్వ హాస్టల్ విద్యార్థుల సమస్యలు పరిష్కరించాలని ఏఐఎస్ఎఫ్ ప్రదర్శణ




రాజంపేట అర్బన్, ఆగస్టు 06, ప్రభాతవార్త:

ప్రభుత్వ హాస్టల్ విద్యార్థుల సమస్యలు పరిష్కరించాలని అఖిల భారత విద్యార్థి సమాఖ్య డిమాండ్ చేసింది. మంగళవారం రైల్వేకోడూరు, రాజంపేట నియోజకవర్గంలోని ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటి, గురుకుల, కస్తూరిబా గాంధి, ఆదర్శ పాఠశాల హాస్టల్లో సమస్యలు పరిష్కరించాలని ఏఐఎస్ఎఫ్ నేతలు, కార్యకర్తలు రాజంపేటలో నిరసన ప్రదర్శణ నిర్వహించారు. పెండింగ్‌లో ఉన్నటువంటి మెస్, కాస్మోటిక్ బిల్లుల బకాయిలను వెంటనే విడుదల చేయాలని, శాశ్వత హాస్టల్ భవణాలను నిర్మించాలని, నిత్యవసర సరుకులకు అనుగుణంగా మెస్, కాస్మోటిక్ చార్జీలను 2500కి పెంచాలని, ఖాళీగా ఉన్నటువంటి వార్డెన్, కుక్, వాచ్మెన్ పోస్టులను వెంటనే భర్తీ చేయాలని డిమాండ్లతో రాజంపేట సబ్ కలెక్టర్ కార్యాలయ ఏఓ సుజాతకు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా సహాయ కార్యదర్శి సి.బాలసుబ్రమణ్యం, హాస్టల్ విద్యార్థి నాయకులు నందకిశోర్, పవన్ తేజ్, రాంప్రసాద్, దినేష్, కార్తీక్, శ్రీహరి, భరత్, సంతోష్, చైతన్య తదితరులు పాల్గొన్నారు.

# దొరకని వరి విత్తనాలు-ఇబ్బందుల్లో రైతులు

దువ్వూరు, ఆగస్టు 06, ప్రభాతవార్త:

మండల పరిధిలోని కేసీ కాలువలకు, కుందూ నదికి, తెలుగుగంగ రిజర్వాయర్‌కు ఒకే సారి నీరు రావడంతో రైతులు వ్యవసాయ పనుల్లో నిమగ్నం అయ్యారు. ఖరీఫ్ సీజన్‌లో పంటలు సాగు చేసేందుకు గాను రైతులు వరి విత్తనాల కొరకు పరుగులు పెడుతున్నారు. ఈ ఏడాది వర్షాలు లేకపోయిన దువ్వూరు మండలంలో వరి పంట సుమారు 15వేల ఎకరాల్లో సాగు అయ్యే అవకాశాలు ఉన్నాయి. దీంతో వరి విత్తనాలకు పూర్తి డిమాండ్ ఏర్పడింది. 15రోజుల క్రితం ఎకరాకు వినియోగించే 30కేజీల బస్తా ధర 1250రూపాయలు ఉండగా, కేసీ కెనాల్‌కు, తెలుగుగంగ రిజర్వాయర్‌కు నీరు రావడంతో ఒకేసారి 30కేజీల బస్తా ధరను 1600కు పెంచారు. రైతులు ఎక్కువగా జిలకర మసూరి, జగిత్యాల, ఎన్డీఎల్ఆర్ వంటి రకాలను సాగు చేస్తారు. ఈ రకమైన వరి విత్తనాలు దువ్వూరు ప్రాంతంలో లభించకపోవడంతో ఇతర ప్రాంతాలైన ఖాజీపేట, నంద్యాల తదితర ప్రాంతాలకు వెళుతున్నారు. గతంలో వ్యవసాయ శాఖ ద్వారా సబ్సిడీపై వరి విత్తనాలను అందజేసేవారు. అయితే ఈ ఏడాది సార్వత్రిక ఎన్నికల సంధర్భంగా ఈ సారి రైతులకు లభించలేదు. దీంతో ప్రైవేట్ వ్యాపారస్థులు ఉన్నట్లు ఉండి వరి విత్తనాల 30కేజీల బస్తాపై 400పెంచేసి అమ్ముతున్నారు. వ్యవసాయ శాఖ అధికారులు ధరలను కట్టడి చేసి రైతులకు అందే విధంగా చూడాలని కోరుతున్నారు.

# ఘనంగా డాక్టర్ వరుణ్‌కుమార్ రెడ్డి జన్మదిన వేడుకలు

ప్రొద్దుటూరు అర్బన్, ఆగస్టు 06, ప్రభాతవార్త:



డాక్టర్ వరుణ్‌కుమార్ రెడ్డి జన్మదిన వేడుకలు మంగళవారం స్థానిక ఉపాధ్యాయ సేవా కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. ఈ సంధర్భంగా డాక్టర్ వరుణ్‌కుమార్ రెడ్డి 38వ జన్మదినం సంధర్భంగా ఆయనకు పలువురు మిత్రులు, ఉపాధ్యాయులు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా భాషోపాధ్యాయ సంఘం అధ్యక్షుడు ఒంటేరు శ్రీనివాసులు రెడ్డి విచ్చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఎస్ సాధణ సమితి అధ్యక్షుడు వెంకట జనార్ధన్ రెడ్డి, మధుబాబు, జనసేన నాయకుడు మాదాసు మురళీ తదితరులు పాల్గొన్నారు.

# నేటి నుంచి హర్ ఘర్ తిరంగా

## ఇంటిపై జాతీయ జెండా ఎగురవేయాలి

## బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రమేష్

రాజంపేట అర్బన్, ఆగస్టు 06, ప్రభాతవార్త:

రాజాధిక అమృత మహోత్సవాల్లో భాగంగా ఈనెల 13వ తేది వరకు జిల్లాలో హర్ ఘర్ తిరంగా కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పోతుగంట రమేష్ నాయుడు తెలిపారు. ఈనెల 6న హర్ ఘర్ తిరంగా కార్యక్రమంపై ఎగ్జిబిషన్, 7న ర్యాలీలు, 8న డ్రాయింగ్ పెయింటింగ్, పోస్టర్ మేకింగ్ జంగిల్స్ రూపొందించడంపై పోటీలు నిర్వహించాలని తెలిపారు. 9న సాంస్కృతిక కార్యక్రమాలు, 10న స్వాతంత్ర్య సమరయోధుడు వి.వి గురించి జయంతి నిర్వహణ, సాయంకాలం హారతులు, 11న వారసత్వ నడకలు, 12న క్రీడా పోటీలు, 13న జాతీయ పతాకంతో సెల్ఫీ దిగుట తదితర దేశ సమగ్రత జాతీయ భావం పెంపొందించే కార్యక్రమాలు నిర్వహించాలని అన్ని జిల్లాల కలెక్టర్లకు ఇప్పటికే ఆదేశాలు వచ్చాయని చెప్పారు. ఇందులో భాగంగా ప్రతి ఇంటిపై మువెన్నెల జెండా రెపరెపలాడే చర్యలు చేపట్టాలన్నారు. ప్రజలంతా హర్ ఘర్ తిరంగా కార్యక్రమంలో విరివిగా పాల్గొనాలని పిలుపునిచ్చారు.

# రోడ్డు ప్రమాదంలో యువకునికి గాయాలు

ముద్దనూరు, ఆగస్టు 06, ప్రభాతవార్త:



మండలంలోని నల్లబల్లె గ్రామ సమీపంలో మంగళవారం నాడు ద్విచక్ర వాహణం బోల్తా పడిన సంఘటనలో యువకుని తలకు తీవ్ర గాయాలు అయ్యాయి. వివరాల్లోకి వెలితే జమ్మలమడుగుకు చెందిన సాయి తేజా అనే విద్యార్థి పులివెందులకు తన సొంత పనుల నిమిత్తం వెళ్లి తిరిగి వస్తుండగా నల్లబల్లె సమీపాన బైకు అదుపుతప్పి సాయితేజ కిందపడటంతో గాయాలు అయ్యాయని స్థానికులు 108కు సమాచారం ఇవ్వగా ఘటన స్థలానికి 108 సిబ్బంది చేరుకొని ప్రధమ చికత్స అనంతరం జమ్మలమడుగు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించినట్లు 108 సిబ్బంది పైలట్ సుబ్రమణ్యం, ఈఎంటీ మహేష్‌లు పేర్కొన్నారు.